

మేకల మోహన్‌కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ మేకల మోహన్‌కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు లభించింది. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పోట్రు గౌతమ్ చేతుల మీదుగా మోహన్ అవార్డు అందుకున్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందించే కిట్‌లు, వారి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ మంచి పేరు తెచ్చుకోవడంతో ఆయన్ను గుర్తించి అవార్డు అందించారు.



బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి నందమూరి యువసేన సభ్యులు

బాలకృష్ణకు శుభాకాంక్షలు

హైదర్‌నగర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నందమూరి బాలకృష్ణకు కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో అభిమానులు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నందమూరి యువసేన సభ్యులు జూబ్లిహిల్స్‌లోని బాలకృష్ణ ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు. నందమూరి యువసేన సభ్యుడు పవన్ మూర్తి మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామకృష్ణ, కోటేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు కాండూరి శుభాకాంక్షలు

బాలానగర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): బాలానగర్ మాజీ కార్పొరేటర్, బ్రహ్మ సంఘం నాయకుడు కాండూరి నరేంద్రాచార్య ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం లక్షడప్పులు, వేల గొంతుకలు సభకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌కు 500 మంది హాజరు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా.శివానంద రెడ్డి, డా.రోహిణిలతో కలిసి హాస్పిటల్ ఛైర్మన్ విక్రమ్ దేవ్‌రావు ప్రారంభించారు. వ్యాధిని ముందస్తుగా తెలుసుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చన్నారు. నోటి, మెడ, గర్భాశయ ముఖద్వార, రొమ్ము, పొట్ట ఉదరం, జీర్ణాశయ, మలద్వారం, కోలన్, కాలేయ క్యానర్ల నిర్ధారణకు 500 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నట్లు హాస్పిటల్ సీఈవో డా.యోబు తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై న్యూట్రీషియన్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ డా.కమలాకర్, డాక్టర్లు ఛాయాదేవి, ఎల్.ప్రమోదిని, స్వరూప, శ్రీనివాసులు, శ్యాం, మౌనిక, సాహితి తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ స్క్రీన్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్లు



పతకంతో మాధవ్

ఖేలో ఇండియాలో మాధవ్‌కు స్వర్ణం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఖేలో ఇండియా శీతాకాల క్రీడల్లో హైదరాబాద్ స్కేటర్ సూరపనేని ప్రణవ్ మాధవ్ పసిడి పతకం సాధించాడు. లద్దాఖ్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ప్రణవ్ స్పీడ్ స్కేటింగ్ 500 మీటర్ల విభాగంలో 54.08 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రీడల్లో తెలంగాణకు ఇది రెండో స్వర్ణం పతకం.

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై హైదరాబాద్ విద్యార్థి

- **19 శిఖరాలు అధిరోహించి సత్తా చాటిన 16 ఏళ్ల విశ్వనాథ్ కార్తికేయ**

బాలానగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ. 16 ఏళ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా(6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటివరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసీజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎటీసీ 1,2, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.



దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరం అకోంకగ్వాపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్ కార్తికేయ



కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు



బాలానగర్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో కాంగ్రెస్ నాయకులు



ఓల్డుబోయినపల్లి సమతానగర్‌లో కార్పొరేటర్ నర్సింహయాదవ్, ఉపకులపతి ప్రముఖ కవి నందిని సిదారెడ్డితో అసోసియేషన్ సభ్యులు

రెపరెపలాడిన జాతీయజెండా



కూకట్‌పల్లి మాధవరంనగర్ నాగార్జున విద్యాలయంలో భారతమాత వేషధారణలో చిన్నారి

ఘనంగా గణతంత్ర వేడుకలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పరిధిలోని పలు డివిజన్లలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ జూపల్లి కృష్ణారావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలుచోట్ల జాతీయ జెండా ఎగురవేశారు. టీడీపీ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి, వివేకానగర్ డివిజన్ పరిధిలో టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రామోజు శివకుమార్, టీడీపీ రాష్ట్ర నాయకులు పాతూరి శివకుమార్‌లతో కలిసి జాతీయజెండా ఎగురవేశారు. పాపిరెడ్డినగర్‌లో సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారు గణతంత్ర పండగను జరుపుకోగా స్కూళ్లలో పిల్లలు జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు.

కేపీహెచ్‌బీకాలనీ: వేడుకలను కేపీహెచ్‌బీ, బాలాజీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీషలతో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పాల్గొని జెండా వందనం చేశారు.

మూసాపేట, బాలానగర్, అల్లాపూర్: మూసాపేట, బాలానగర్ డివిజన్ల పరిధుల్లోని రిపబ్లిక్ వేడుకల్లో ఘనంగా జరిగాయి. మూసాపేట డివిజన్ మోతీనగర్ బీజేపీ కార్యాలయంలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, డివిజన్ అధ్యక్షుడు ఎర్రస్వామితో కలిసి జాతీయజెండా ఎగురవేశారు. అల్లాపూర్ డివిజన్‌లోని అనేకచోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టతను, స్వాతంత్ర్య సమరయోధుల గాథలను గుర్తుచేసుకున్నారు.



వివేకానందనగర్‌లోని వెంకటేశ్వరనగర్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్‌గౌడ్



వేడుకలో వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి



కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



టీడీపీ ఆధ్వర్యంలో నందమూరి సుహాసిని యువసేన అధ్యక్షులు సురేష్



జనసేన ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో కూకట్‌పల్లి ఇన్‌చార్జి ప్రేమకుమార్



మోతీనగర్ బీజేపీ వార్డ్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



వేడుకలో అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం, బీఆర్ఎస్ బీసీ నేత నాగుల సత్యం



అల్లాపూర్ డివిజన్ కే.ఎస్.నగర్‌లో జెండా వందనం చేస్తున్న టీపీసీసీ సభ్యుడు గాలి బాలాజీ



వివేకానందనగర్‌లో వేడుకలో టీడీపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రామోజు శివకుమార్, పి.వెంకట్‌రావు



బాలానగర్ ఐడీపీఎల్ కాలనీలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య సమర యోధులకు హారతులిస్తున్న ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్, ఎస్సైలు



బాలానగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సునిల్‌కుమార్, వెంకట్‌రెడ్డి



బాలానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



బేగంపేటలో వందన సమర్పణ చేస్తున్న సీనియర్ నాయకుడు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు

ఎమ్మెల్యే కృష్ణారావుకు కృతజ్ఞతలు

హైదర్‌నగర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు 1, 2 ఫేజ్ వాసులు కోసం ఆహ్లాదకరమైన గ్రీనరీ పార్కు, ఆట స్థలాలు అందుబాటులోకి తీసుకువచ్చిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. పార్కు, ఆట స్థలాలను అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. హౌసింగ్ బోర్డు అధికారులు గ్రీన్‌బెల్ట్ కింద చూపిన సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని విక్రయించేందుకు యత్నించగా స్థానికంగా ఉన్న సంక్షేమ సంఘం పెద్దలు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోర్టును ఆశ్రయించి భూములు అమ్మకుండా అడ్డుకున్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. 2018లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోనే పార్కును నిర్మించే విధంగా మాధవరం కృష్ణారావు చర్యలు తీసుకోవడం, అప్పటి హౌసింగ్ బోర్డు వీసీ చిత్రా రామచంద్రన్‌ను ఒప్పించి రెండున్నర కోట్లు మంజూరు చేయడం పార్కు పనులు చేపట్టేలా ఎమ్మెల్యే చేసిన కృషికి నేడు ఫలితం దక్కిందని యూత్ సభ్యులు తెలిపారు. బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషబాబురావు చేతుల మీదుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్ మోజెస్, సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు 1, 2 ఫేజ్ యూత్ సభ్యులు



నేతాజీ పార్కు ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ శిరీష బాబురావు, రాజిరెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీలో నేతాజీ పార్కు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఫేజ్-1, ఫేజ్-2లో నూతనంగా అభివృద్ధి చేసిన నేతాజీ పార్కును ఆదివారం కార్పొరేటర్ శిరీష బాబురావు సమక్షంలో అసోసియేషన్ అధ్యక్షులు కల్లెం రాజిరెడ్డి ప్రారంభించారు. గత 20 ఏళ్లుగా స్థలంపై పోరాడి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ల సహకారంతో హౌసింగ్‌బోర్డు నుంచి క్లియరెన్స్‌తో పార్కు అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈద లక్ష్మారెడ్డి, కోశాధికారి సాంబయ్య, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం హరి

బాలానగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీడిపో డీఎం డీ హరి ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రవాణాశాఖ అధికారులు నూతన సంవత్సర క్యాలెండర్, ఇన్విటేషన్‌ను ఎమ్మెల్యేకు అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డిపో ఉద్యోగులు మల్లారెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేస్తున్న కూకట్‌పల్లి డిపో డీఎం హరితో ఆర్టీసీ ఉద్యోగులు

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి: మాలతి

భెల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు నేర్పిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని బీహెచ్‌ఈఎల్ ఆర్థిక విభాగ జనరల్‌మేనేజర్ మాలతి అన్నారు. టౌన్‌షిప్‌లో గల ఈశ్వరీయ బ్రహ్మకుమారీ కేంద్రంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జీఎం మాలతి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆ శక్తిని గమనించి, వారికి ఆయా రంగాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు, చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తే వారి ప్రతిభకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక పర్యటనల ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కలుగుతుందని, అది వారి ఎదుగుదలకు నాందిగా మారుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఎదిగాయని, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయనారు. అనంతరం విద్యార్థులకు ఆధ్యాత్మిక జ్ఞానం ధ్యాన సాధనపై శిక్షణ లిచ్చారు.

క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

భెల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యువత వెటరన్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి సూచించారు. బెల్ ఎంఐజీకాలనీలో గల పోచమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో కాలనీమాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్రదినోత్సవ వేడు కలు, అభినందన సభలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు వయస్సుతో సంబంధంలేదని నిరూపిస్తూ, నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న వయోవృద్ధ క్రీడాకారుల మనోధైర్యం చాలా గొప్పదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలను సాధిస్తారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా పనుల కోసం సోమవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 3 వరకు ఆరోఫేజ్, గోకుల్ ప్లాట్స్, సర్దార్‌పటేల్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, వసంతనగర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమ లు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలను జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా స్పందించకపోతే, వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.28, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.45, బజ్జిమిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, క్యాబేజి రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.21, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడుకాయ రూ.45, గోరుచిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.23, క్యాప్సికమ్ రూ.35, ఆలుగడ్డ రూ.25, కీర రూ.28, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.39, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.280, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆకాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు, మంజులరెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగురవేస్తున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


సుమన్ మహిళదక్షిత కళాశాలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి


నల్లగండ్లలో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


మసీద్‌బండలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా గణతంత్ర వేడుకలు


గోకుల్‌ప్లాట్స్‌లో ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి రజని


గౌలిదొడ్డి వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శేరిలింగంపల్లి జోన్‌బృందం: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్, హఫీజ్‌పేట, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో ఆయా కాలనీ అసియేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, పోలీస్‌యంత్రాంగం, వ్యాపారవాణిజ్య సంస్థల యాజమానులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంతో పాటు పలు ప్రాంతాల్లో కార్పొరేటర్లు, నాయకులతో కలిసి జెండా వందనంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, మసీద్‌బండలో బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులతో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.హఫీజ్‌పేటలో కార్పొరేటర్ పూజిత, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రతి పౌరుడు దేశపురోభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గోకుల్‌ప్లాట్స్‌లోని డ్రీం ఫర్‌గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి రజని ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మియా పూర్‌లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రాయదుర్గంలో మాజీ కార్పొరేటర్, గచ్చిబౌలిలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.


హఫీజ్‌పేటలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ పూజిత


చందానగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మంజుల రాఘునాథ్‌రెడ్డి

ఖైల్‌కాలనీ: బెల్ అధికార, గుర్తింపు కార్మిక సంఘాలు, కాలనీలో గల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, సూపర్‌వైజర్స్ అసోసియేషన్, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్సీ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు సురేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు జి.మోహన్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

చందానగర్: చందానగర్ డివిజన్‌లో గణతంత్ర దివోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమన్ మహిళా దక్షిత సమితా కళాశాలలో చెవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి, చందానగర్‌లో కార్పొరేటర్ మంజులరాఘునాథ్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ, హుడాకాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు, హుడా కాలనీలో జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ మాధవరెడ్డి, టీడీపీ కార్యాలయంలో నాయకులు జెండాను ఎగురవేశారు.


లింగంపల్లిలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్


ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో గణతంత్ర వేడుకలు


హుడాకాలనీలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉరిటి వెంకట్రావు


గచ్చిబౌలి నల్లగండ్లలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా


చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉపకమిషనర్


ఎంఐజీ సొసైటీ కార్యాలయంలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి


హుడాకాలనీ పార్టీ కార్యాలయంలో నాయకులతో జనసేన పార్టీ ఇన్‌చార్జి మాధవరెడ్డి


జోనల్ కార్యాలయం ముందు ఆవిష్కరిస్తున్న జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి


హైదర్‌నగర్‌లో జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


ఆల్విన్‌కాలనీ బీజేపీ కార్యాలయంలో...


ఆల్విన్‌కాలనీలో జిల్లా గణేష్‌నేత


ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో వేడుకల్లో పట్వారి శశిధర్


హఫీజ్‌పేటలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, బాలింగ్ గౌతంగౌడ్


వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు మోహన్‌గౌడ్


ఎస్సీ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు సురేందర్


జాగల్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పలు సంస్థల ఫౌండర్లతో డా.రాజ్ పి.నారాయణం

జాగల్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ కొత్త ఆవిష్కరణలకు పునాదని, కొత్త ఆలోచనలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని జాగల్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా.రాజ్ పి.నారాయణం అన్నారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో వంశీరాం సువర్ణ దుర్గా టెక్ పార్కులో అత్యాధునిక హంగులతో రూపొందించిన జాగల్ కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. పి.నారాయణం, జాగల్ మేనిజింగ్ డైరెక్టర్, సీఈఓ అవినాష్ రమేష్ గోడ్బోండిలు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఈ ఏడాది రూ. 595 కోట్లతో సేవలు విస్తరిస్తున్నామని, 400 మంది ఉద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. కార్యాలయంలో పూర్తి ఆటోమేషన్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉద్యోగులు, వ్యాపారాల అవసరాలను తీర్చడానికి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

అగ్రస్థానంలో స్వింగ్ కింగ్స్ జట్టు


కెప్టెన్ జయంత్ రెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెపీజీఎల్) మూడో రోజు పోటీలు ముగిసేసరికి స్వింగ్ కింగ్స్ జట్టు అగ్ర స్థానంలో నిలిచింది. ఆదివారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో జరిగిన ఈ పోటీల్లో మూడో రౌండ్‌లో స్వింగ్ కింగ్స్ 150 పాయింట్లు సాధించి, మొత్తంగా 527 పాయింట్లతో టాప్‌లో నిలిచింది. స్వింగ్ కెప్టెన్ మాదిరెడ్డి జయంత్ రెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అజైల్, ఎంవైకే స్ట్రయికర్స్ జట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై హైదరాబాద్ విద్యార్థి

19 శిఖరాలు అధిరోహించి సత్తా చాటిన 16 ఏళ్ల విశ్వనాథ్ కార్తికేయ


అకోంకగ్వాపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్ కార్తికేయ

బాలానగర్, జనవరి26 (ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ.

16 ఏళ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22వ తేదీన దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా (6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు.

ఇప్పటివరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసీజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎట్‌సీ 1,2, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిల్‌మంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.

సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవం

ఖైల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ మ్యాక్ సొసైటీ కాలనీలో గల శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బాబా విగ్రహానికి నిత్య అభిషేకాలు,అర్చనలతో పాటు విశేషపూజలు, హారతులు నిర్వహించారు. సుప్రభాత సేవ, హారతి, ధూపసేవలు జరపగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు సాయిబాబాకి పూజలు చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కాలనీ సొసైటీకమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పూజల్లో పాల్గొన్నారు.

క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి

ఖైల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యువత వెటరన్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి సూచించారు. బెల్ ఎంఐజీకాలనీలో గల పోచమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో కాలనీమాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్రదినోత్సవ వేడుకలు, అభినందన సభలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు వయస్సుతో సంబంధంలేదని నిరూపిస్తూ, నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న వయోవృద్ధ క్రీడాకారుల మనోధైర్యం చాలా గొప్పదన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే మరిన్ని విజయాలను సాధిస్తారని పేర్కొన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి: మాలతి

ఖైల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు నేర్పిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని బీహెచ్‌ఈఎల్ ఆర్థిక విభాగ జనరల్‌మేనేజర్ మాలతి అన్నారు. టౌన్‌షిప్‌లో గల ఈశ్వరీయ బ్రహ్మకుమారీ కేంద్రంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జీఎం మాలతి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆ శక్తిని గమనించి, వారికి ఆయా రంగాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు, చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తే వారి ప్రతిభకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక పర్యటనల ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కలుగుతుందని, అది వారి ఎదుగుదలకు నాందిగా మారుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఎదిగాయని, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయనారు. అనంతరం విద్యార్థులకు ఆధ్యాత్మిక జ్ఞానం ధ్యాన సాధనపై శిక్షణలిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కేంద్ర ఇన్‌చార్జి బీకె.నిర్మల, జాతీయ మిడియా కోఆర్డినేటర్ సరళ, బెల్ ఆసుపత్రి సీఎండీ బితికానేయ్, జీఎంలు అరుణ్‌కుమార్, సైబరాబాద్ ఏసీపీ శ్రీనివాస్, జోతీ విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ అంబ్రోస్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, వస్తువులను విరాళంగా అందజేశారు.

ప్రొఫెసర్ ఐనుల్ హసన్‌కు పురస్కారంపై హర్షం



హైదరబాద్ సిటీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఐనుల్ హసన్‌కు కేంద్ర హోంశాఖ పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించిన సందర్భంగా వర్సిటీ అధ్యాపకులు, ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఐనుల్‌హసన్ యూపీ ప్రయాగ్‌రాజ్‌లో 1957 ఫిబ్రవరి 15న జన్మించారు. బ్యాచ్‌లర్ ఆఫ్ ఆర్ట్స్‌లో డిగ్రీ, మాస్టర్స్‌తోపాటు పీహెచ్‌డీ కూడా పూర్తిచేశారు. జేఎన్‌యూలో పర్షియన్ అండ్ సెంట్రల్ ఏషియన్ స్టడీస్‌లో ప్రొఫెసర్‌గా, న్యూజెర్సీలోని రొగర్స్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిడిల్ ఈస్టర్న్ స్టడీస్‌లో ప్రొఫెసర్‌గా పని చేశారు. పర్షియన్ స్కాలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు 2009 నుంచి 2011 వరకు ప్రెసిడెంట్‌గా ఉన్నారు. లిటరేచర్ అండ్ ఎడ్యుకేషన్ విభాగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం హసన్‌కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. ఆదివారం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ హసన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


శిబిరంలో పాల్గొన్న రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ఖైల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తలసీమియా వ్యాధిని ముందస్తుగా గుర్తించి, చికిత్స చేయిస్తే నివారణ సాధ్యమవుతుందని శ్రీ కృష్ణాయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ జొన్నలగడ్డ బసవరాజు యాదవ్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడబోయిన రామస్వామి యాదవ్, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోందన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ వ్యాపోకిన వారు ఎక్కువగా ఉన్నారని తెలిపారు.


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద జెండా వందనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు


నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, కార్పొరేటర్లతో కలసి జాతీయ జెండాను ఎగుర వేసిన మేయర్ నీలారెడ్డి


నిజాంపేట్ కార్పొరేషన్‌లో జెండాను ఎగురవేసిన డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, ఎన్‌ఎంఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్


నందానగర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేస్తున్న కార్పొరేటర్ బీ.విజయ్‌శేఖర్‌గౌడ్

ఘనంగా గణతంత్ర వేడుకలు

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం కనుల పండుగగా సాగింది. ఎటుచూసినా మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, బస్తీలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాన్యులు జాతీయ జెండాకు వందనం చేసి, ప్రసంగించారు. అక్కడక్కడ గణతంత్ర వేడుకల సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు.

- కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)


జెండా వందనం కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదామహ్మద్ రఫీ


దుండిగల్ మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్ సత్యనారాయణ


కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేస్తున్న చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి


దుండిగల్ మున్సిపాలిటీ 10వ వార్డు డబుల్ బెడ్‌రూమ్‌ల సముదాయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి


నిజాంపేట్ కార్పొరేషన్‌లో జాతీయ జెండావిష్కరణలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి


నిజాంపేట్ ప్రగతినగర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, బీపీ చెక్ చేయించుకుంటున్న మేయర్ కొలన్ నీలారెడ్డి. ఇందులో దాదాపు 5 వందల మంది ఉచిత పరీక్షలు చేయించుకున్నారు.


గండిమైసమ్మలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు


బాచుపల్లి 18వ డివిజన్‌లో కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి


జీడిమెట్ల డివిజన్ ఫస్ట్ ఎవెన్యూలో జెండావిష్కరణలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి


జీడిమెట్ల బస్సుడిపో వద్ద జెండాను ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి


బీజేపీ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి


చింతల్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న చింతల నాగరాజు


బాచుపల్లిలోని తెలుగు వర్సిటీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వర్సిటీ ఉపాధ్యక్షుడు వి.నిత్యానందరావు


జగద్గిరిగుట్ట శ్రీనివాసనగర్‌లోని నవోదయా స్కూల్లో గణతంత్ర వేడుకల సందర్భంగా నృత్యం చేస్తున్న విద్యార్థులు


నిజాంపేట్‌లో భారీ జెండాను ఎగురవేస్తున్న విద్యార్థులు


కుత్బుల్లాపూర్ మండల కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖర్జునరావు, ఆర్ఐ


సూరారం పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ భరత్ కుమార్, ఎస్ఐలు, సిబ్బంది


జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన జెండా వందనంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది


వార్డులో సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మేయర్ కొలన్ నీలారెడ్డి

అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు : మేయర్

నిజాంపేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ 6, 8 డివిజన్లలోని స్థానిక కార్పొరేటర్లతో కలిసి మేయర్ కొలన్ నీలారెడ్డి ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రజల సహకారంతో నిజాంపేట్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచామని, ఇక ముందు కూడా ప్రజాసేవలో కొనసాగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఓవర్‌లాక్ పార్కు నంబరు -1, సిరి బాలాజీ టవర్స్‌లో సీసీ రోడ్డు పనులకు మేయర్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్యవాణి, సురేష్‌రెడ్డి, ఆయా డివిజన్ల ప్రజలు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.


కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు

మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు

పేట్‌బషీరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మానవుల తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీలోని జయభేరి కాలనీవాసులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే గమ్య స్థానాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.


చిన్నారులతో సాయి పంతుల బృందం

స్వాతంత్ర్య ఆశయాలను నెరవేర్చేదే రిపబ్లిక్‌డే

దుండిగల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : భారత పౌరులందరినీ ఒకే ప్రజాస్వామ్య వ్యవ స్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి మహామహులు రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభవేళ రిపబ్లిక్‌డే అని ఎన్‌ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర నాయకులు సాయికుమార్ పంతుల అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నివసించే చిన్నారులతో రిపబ్లిక్‌డే వేడుకలను జరుపుకున్నారు. భారత రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమహారం కాదు.

స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాలు, మూల స్తంభాలుగా అన్ని విధాల ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయమని చిన్నారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, సుజిత్, మహేష్, అర్జున్ ఉన్నారు.

విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి

భెల్‌కాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు నేర్పిస్తే సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని బీహెచ్‌ఈఎల్ ఆర్థిక విభాగ జనరల్‌మేనేజర్ మాలతి పేర్కొన్నారు. టౌన్‌షిప్‌లో గల ఈశ్వరీయ బ్రహ్మకుమారీ కేంద్రంలో ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జీఎం మాలతి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆ శక్తిని గమనించి, వారికి ఆయా రంగాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు, చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తే వారి ప్రతిభకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక పర్యటనల ద్వారా విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కలుగుతుందని, అది వారి ఎదుగుదలకు నాందిగా మారుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఎదిగాయని, ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయనారు. అనంతరం విద్యార్థులకు ఆధ్యాత్మిక జ్ఞానం ధ్యాన సాధనపై శిక్షణలిచ్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కేంద్ర ఇన్‌చార్జి బీకే.నిర్మల, జాతీయ మిడియా కోఆర్డినేటర్ సరళ, భెల్ ఆసుపత్రి సీఎండీ బితికానోయ్, జీఎంలు అరుణ్‌కుమార్, సైబరాబాద్ ఏసీపీ శ్రీనివాస్, జోతీ విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ అంబ్రోస్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, వస్తువులను విరాళంగా అందజేశారు.

ఆర్టీసీ కాలనీ డ్రైనేజీని అరికట్టండి

దుండిగల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని ఆర్టీసీ కాలనీ నుంచి డ్రైనేజీనీరు నేరుగా మల్లంపేట గ్రామ పరిధిలోని వెంచర్‌లోకి వస్తోంది. దీనివల్ల మల్లంపేట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో ఇరు మున్సిపాలిటీల అధికారులు సమగ్రం పరిశీలించి డ్రైనేజీనీరు రాకుండా చూడాలని మల్లంపేట నివాసులు ఎంబరి ఆంజనేయులు కోరారు. దీని వల్ల మల్లంపేటలోని మాదాసు రామచంద్రాకాలనీ 294 సర్వే నంబరులో ఉన్న ఇళ్లలోకి పెద్దఎత్తున డ్రైనేజీ నీరు చేరుతోందన్నారు. ఈ విషయంలో గతంలో కూడా నిజాంపేట్ మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని తాము కోరామని,

అయినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మల్లంపేట వాసులంతా కలిసి నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి, ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆదివారం స్థానిక మహిళలతో కలిసి పొంగివస్తున్న డ్రైనేజీని ఆంజనేయులు పరిశీలించారు.


రామచంద్రాకాలనీ గుంతలో పారుతున్న డ్రైనేజీని మహిళలతో కలిసి పరిశీలిస్తున్న ఆంజనేయులు

దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరంపై హైదరాబాద్ విద్యార్థి

- 19 శిఖరాలు అధిరోహించి సత్తా చాటిన 16 ఏండ్ల విశ్వనాథ్ కార్తికేయ

బాలానగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆత్మవిశ్వాసం, సాధించాలనే పట్టుదల ఉంటే ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదని చాటుతున్నాడు బాలానగర్ ఫిరోజ్‌గూడకు చెందిన విశ్వనాథ్ కార్తికేయ. 16 ఏండ్ల ప్రాయంలో 7 ఖండాలకు చెందిన 18 ఎత్తైన శిఖరాలను అధిరోహించిన కార్తికేయ ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని అకోంకగ్వా (6,961 మీటర్ల) శిఖరాన్ని అధిరోహించి మరో రికార్డు సృష్టించాడు. సుచిత్రా ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తికేయ రానున్న మే మాసంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టును అధిరోహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. ఇప్పటివరకు నార్త్ అమెరికాలోని డెనాలి, యూరప్‌లోని ఎల్‌బ్రస్, ఆఫ్రికాలోని కోసీజ్‌కో, ఇండియాలోని కాంగ్‌ఎటీసీ 1,2, ఫ్రెండ్‌షిప్ పీక్, నేపాల్‌లోని ఐస్‌ల్యాండ్‌పీక్, సౌత్ ఆఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, అంటార్కిటికాలోని విన్సన్ మాసిఫ్‌ను అధిరోహించాడు.


దక్షిణ అమెరికాలోని ఎత్తైన శిఖరం అకోంకగ్వాపై త్రివర్ణ పతాకంతో విశ్వనాథ్

బౌరంపేట యువకుడు సైతం..

దుండిగల్‌లో

దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామానికి చెందిన యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ఈ నెల 22న దక్షిణ అమెరికాలోని సముద్ర మట్టానికి 695 మీటర్ల ఎత్తులో ఉన్న అకొంకగ్వా పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండాను పర్వతంపై ఎగురవేశాడు. తులసిరెడ్డి గతంలో కూడా రష్యాలోని ఎత్తైన పర్వతాన్ని, మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని, ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని, లడక్‌లోని స్టాక్ కాంగ్రీ పర్వతాన్ని అధిరోధించి భారత దేశ పౌరుడిగా సత్తా చాటాడు. గ్రామానికి మంచి పేరు తెస్తున్న యువకుడిని యువత ఆదర్శంగా తీసుకొనిముందుకు నడవాలని గ్రామస్తులు కోరారు.


అకొంకగ్వా పర్వతంపై జాతీయ జెండాను ఎగురవేసిన తులసిరెడ్డి